


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

02 బుధవారం సెప్టెంబర్ 2026 పేజీలు: 3


## పాఠశాలను సందర్శించిన ఎంఈఓ శ్రీనివాస్



**సత్య నిష్ఠ :తిరుమలగిరి సాగర్ :** తిరుమలగిరి (సాగర్ ) రాజవరం గ్రామంలో పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ శ్రీనివాస్ మధ్యాహ్న భోజనం రోజువారి విద్యా విధానాన్ని అడిగి తెలుసుకుని చదువుతోపాటుగా ఆటల్లో రాణించే విధంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు గ్రామస్తులు దుగ్గే వెంకన్న లాయర్ విద్యార్థిని విద్యార్థులకు సరిపడా నోట్ బుక్స్ పెన్నులు ఎంఈఓ శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఆర్పి నాగయ్య అధ్యక్షులు వెంకటేశ్వర్లు బడేమియా చాంద్ పాషా వార్డ్ మెంబర్ నాగేశ్వరరావు డి సైదులు ఎం సైదులు రామలింగం కోటేష్ గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు...420 హామీల పరిస్థితి ఏంటి?

- **రైతు సమస్యలపై బీఆర్ఎస్ పోరుబాట**
- **మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి**

**సూర్యాపేట (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో గౌస్)**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతు న్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ప్రభుత్వ ం స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడటంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. వెలిగొండ, పోతిరెడ్డిపాడు తదితర ప్రాజెక్టుల విషయంలో తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలుగుతున్నా ప్రభుత్వం తగిన స్థాయిలో స్పందించడం లేదని



విమర్శించారు. రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాల విషయంలో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని కోరారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందని నాయకులు పేర్కొన్నారు. రైతుబంధు, రైతుబీమా, సాగునీటి ప్రాజెక్టులు, నిరంతర విద్యుత్ వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశామని గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు అందిన ప్రయోజనాలతో పోలిస్తే ప్రస్తుతం రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని అన్నారు.రైతు భరోసా, పంటలకు బోనస్, నిరంతర విద్యుత్ వంటి అంశాల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నియోజక వర్గాల వారీగా ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు ప్రకటించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం మిర్యాలగూడలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. రైతులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వంపై తమ నిరసనను తెలియజేయాలని కోరారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

# సెప్టెంబర్ 05, 06 తేదీల్లో సిఐటియు రాష్ట్ర కమిటీ సమావేశలు

- **సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం**





**యాదగిరిగుట్ట- సెప్టెంబర్ 1 (సత్య నిష్ఠ):** సెప్టెంబర్ 05, 06 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే సి ఐ టి యు రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో సమావేశాల జయప్రదం కోరుతూ యాదగిరిగుట్ట పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలకు అఖిల భారత నాయకత్వం హాజరగుచున్నారని , రాష్ట్రంలోని అన్ని జిల్లాల ముఖ్య మైన ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ సమావేశాల్లో సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని వివరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 4 లేబర్ కోడ్లుగా మార్చి కార్మికులను నయా బానిసలుగా మారుస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా లేబర్ కోడ్లను బలపరుస్తూ, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని మండిపడ్డారు. జీవో ఎం.ఎస్.నెం. 6 ద్వారా కనీస వేతనాల అమల్లో జరుగుతున్న లోపాలను సరిదిద్ది, శాస్త్రీయంగా వేతనాలను సవరించి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మొదటి సారి యాదగిరిగుట్టలో జరిగే రాష్ట్ర కమిటి సమావేశాలను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ బైక్ ర్యాలీ లో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎస్కే షరీఫ్, సిఐటియు పట్టణ కన్వీనర్ సిస శ్రీను , హమాలీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చుక్కల వెంకటయ్య, శ్రీశైలం నాయకులు నగేష్, శ్రీశైలం అనిల్ ,మల్లేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**విఆర్ పురం-సత్య నిష్ఠ**

పోలవరం జిల్లా విఆర్ పురం మండలం చిన్న మట్ట పల్లి గ్రామ సచివాలయం సిబ్బంది ఎనిమా నేటర్ మహిళా పోలీస్ పొడియం దీప అగ్రికల్చర్ అసిస్టెంట్ సాయి వెటనారి అసిస్టెంట్ వెంకటేష్ వెల్పర్ అసిస్టెంట్ పైదా లక్ష్మి బి శేషి కళ చిన్న మట్ట పల్లి గ్రామపంచాయతీ గ్రామ గ్రామానకి వెళ్లి సమాజిక ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇంటింటికి వెళ్లి లబ్ధిదా రులకు అందజేశారు టిడిపి మండల కార్యదర్శి సోడే జోగారావు పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని కూటమి ప్రభుత్వం రాష్టంలో కొత్తగా పించన్లు అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైందని వృద్ధులు వితంతువులు దివ్యాంగులు చేనేత గీత కార్మికుల సెప్టెంబర్ రెండో వారం నుంచి దరఖాస్తులు గ్రామ సచివాలయంలో ఇవ్వవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పండా రత్తయ్య సోడే ప్రసాద్ సోడే తమ్మయ్య పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా నేటి నుండి 30 పోలీస్ యాక్ట్ అమలు

- కోదాడ డి ఎస్ పి. శ్రీనివాస్ రెడ్డి



కోదాడ - సెప్టెంబర్ 1 (సత్యనిష్ఠ) సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ నేటి నుండే అమలు లో ఉంటుందని శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు అవాంఛనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహా ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్త చర్యల్లో భాగంగా కోదాడ డివిజన్ లో 30 పోలీస్ యాక్టివ్ అమలులో కొన సాగుతుందని, కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున జిల్లాలో ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరే గింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుంపులు గుంపులుగా ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించ రాదని మరియు సభలు, సమావేశాలు చేయ రాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డ కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశం తో నేరాలను ఉసి గొలిపేటు వంటి ఆయుధాలు, కలిగి ఉండ రాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహాము లాంటివి పూర్తిగా నిషేధించ బడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు, వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ప్రచార రథలు, మైకులు తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించ బడ్డాయని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ ప్రకారం చట్ట పరమైన చర్యలు తప్పవన్నారు. నిబంధనలను తప్పని సరిగా ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకొని అనుమతులు పొందాలన్నారు. పొందాలంటే డీఎస్పీ స్థాయి అధికారి నుండి పై స్థాయి అధికారుల ద్వారానే ముందస్తు అనుమతులు ఉంటాయని తెలిపారు. జిల్లా పోలీసు శాఖ విధించిన యాక్ట్ ప్రకారం ప్రజలందరూ సహకరించాలని డీఎస్పీ శ్రీనివాసరెడ్డి కోరారు.

# సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ కారిడార్ ఏర్పాటు చేయాలని నాయకులు దీక్షలు

**సూర్యాపేట (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో గౌస్)**

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష బుల్లెట్ ట్రైన్ లక్ష్యంగా సూర్యాపేటలో జరుగుతున్న ఉద్యమం ప్రజల చేతిలోకి వెళ్లి ప్రభుత్వాలను కదిలించే స్థాయికి చేరిందనిమాజీ మున్సిపల్ చైర్మన్ లు జుట్టుకొండ సత్యనారాయణ, పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు. సూర్యాపేట కు బుల్లెట్ ట్రైన్ కారిడార్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద 19వ రోజు మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకత్వం రిలే నిరాహార దీక్షలో పాల్గొనగా దీక్షను ప్రారంభించి సంఘీభావం తెలిపిమాట్లాడా రు. అఖిలపక్షశీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఉద్యమం బుల్లెట్ ట్రైన్ తప్పక వస్తుందనీ ప్రజల్లో నమ్మకం ఏర్పడిందన్నారు. ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రజా ప్రతినిధుల ను కలిసి



వినతిపత్రాలు కూడా కాకుండా బుల్లెట్ ట్రైన్ పక్కదారి పట్టకుండా అఖిలపక్షం చేస్తున్న ఉద్యమాన్ని అభినందించారు.సూర్యాపేట పట్టణ వ్యాపారస్తులు బొమ్మిడి లక్ష్మీనారాయ ణ, వివిధ పార్టీల నాయకులు చల్ల మల్ల నరసింహ, పేర్ల నాగయ్య, సలిగంటి వీరేంద్ర, పిండిగ నాగమణి, కందాల శంకర్ రెడ్డి, వేల్పుల వెంకన్న, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు గట్ల శంకర్ ఎల్లంల నరేష్,వల్లపు దాసు సాయికుమార్, వీరబోయిన రవి, షేక్ జహంగీర్, భయ్యా మల్లికార్జున్ యాదవ్, వజ్జా వీరయ్య యాదవ్, నారా బోయిన వెంకట్ యాదవ్, తన్నీరు వాసు, మేకన బోయిన శేఖర్, శివ కృష్ణ, దాసరి రాములు పూల మాలలు వేసి దీక్షలను ప్రారంభించడం జరిగింది. 19వ దీక్షలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షా ప్రధాన కార్యదర్శిలు ములకల పల్లి రాములు, మట్టి పెళ్లి సైదులు, జిల్లా ఆఫీస్ బేరర్స్ పులుసు సత్యం, జంపాల స్వరాజ్యం, పోసనబోయిన హుస్సేన్, మిట్ట పల్లి లక్ష్మి,సోమ పంగు జానయ్య, సిరికొండ శ్రీను, కడెం కుమార్, ఆరే రామకృష్ణారెడ్డి, అంజపల్లి లక్ష్మయ్య, అమర గాని కనకయ్య, చిన్న బోయిన వీరయ్య, బత్తుల రవి, పులసరి వెంకట ముత్యం, బోనగిరి లింగయ్య, ఇరుగు రమేష్, సత్యం, కొల్లూరి బాబు తదితరులు దీక్షలో కూర్చున్నారు.

# రాజకీయంగా ఎదుర్కొన్నలేక బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై డాడీ చెయ్యడం హేయా మైన చర్య కొండ హరీష్

**సత్య నిష్ఠ ఆర్ సి హుజుర్నగర్**

రాజకీయంగా ఎదుర్కొన్నలేక భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడి చెయ్యడం హేయా మైన చర్య అని బీజేపీ హుజుర్నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఆరోపించారు సోమవారం పట్టణం కేంద్రం లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన పాల్గొని మాట్లడుతూ రాజకీయంగా బీజేపీని ఎదుర్కొనే ధైర్యం లేకనే కొంతమంది దాడులు, బెదిరింపులు, భౌతిక దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ ప్రత్యర్థులను ఎదుర్కోవాల్సింది విధానాలతో కానీ, దాడులతో కాదని ఆయన అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి చేయడం అంటే కేవలం ఒక పార్టీ కార్యాలయంపై దాడి చేయడం కాదని, అది ప్రజాస్వామ్య



వ్యవస్థపై, రాజకీయ స్వేచ్ఛపై, రాజ్యాంగ విలువలపై దాడి పేర్కొన్నారు. అదేవిధంగా నల్గొండ జిల్లా అధ్యక్షుల ఇంటిపై దాడి చేయడం మరింత తీవ్రమైన విషయమని, రాజకీయ నాయకుల కుటుంబాల భద్రత విషయంలో ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.దాడులతో బీజేపీని అణచివేయాలని చూస్తే అది పగటి కలే. ఒక్క కార్యకర్తను బెదిరిస్తే వందలాది మంది కార్యకర్తలు ప్రజల మధ్యకు వస్తారు. బీజేపీ భయపడే పార్టీ కాదు… ప్రజల కోసం పోరాడే పార్టీ"లి అని ఆయన స్పష్టం చేశారు.రాజకీయ ప్రత్యర్థులను భౌతికంగా అణచివేయాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతుందని, ఇలాంటి ఘటనలను ప్రభుత్వం ఉపేక్షిస్తే చూస్తూ ఊరుకోబోమని, ఈ దాడులకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి, సమగ్ర విచారణ జరిపి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ తో పాటు లీగల్ సెల్ నాయకులు పిడమర్తి చంద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శులు గుండా గోపి, రాళ్లబండి రామారావు, ఉపాధ్యక్షుడు పైడిమర్రి విజయ్, చుక్క హరీష్, సతి బలవంత్ సింగ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ సదస్సు విజయవంతం చేయాలి

**యమ్ ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు రవి**

**సత్యనిష్ఠ-ఆర్ సి హుజుర్నగర్**

సెప్టెంబర్ 9 నా వరంగల్ లో ఎమ్ ఆర్ పి ఎస్ యమ్ ఎస్ పి మండలల జాతీయ సదస్సు ను విజయవంతం చెయ్యాలని యమ్ ఆర్ పి సూర్యాపేట జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మండల అధ్యక్షులు కొత్త పల్లి రవి మాదిగ లలు పాల్గొని మాట్లడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం, ఎందరో మాదిగ అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగా నేడు వర్గీకరణ సాధించడం జరిగిందని, సాధించిన వర్గీకరణ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలంటే విద్య పరంగా, రాజకీయపరంగా, ఆర్థికపరంగా జాతిని మేల్కొలిపి ఐక్యత చేయవలసిన అవసరం ఉంది అని, ఆ కార్యక్రమంలో భాగంగానే సెప్టెంబర్ 9 వరంగల్ లో మండలాల జాతీయ సదస్సు నిర్వహించడం జరుగుతుందని అన్నారు కార్యక్రమానికి ఎస్సీ వర్గీకరణ ప్రదాత, ఆరోగ్యశ్రీ,వికలాంగుల పింఛన్, సబ్బండ వర్గాల ఆశ జ్యోతి అయినా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిగా పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా సీనియర్ నాయకులు జిల్లా మాజీ కన్వీనర్ ఏపూరి రాజు మాదిగ, ఎంఎస్పి జిల్లా మాజీ కార్యదర్శి ఎడవెల్లి చంద్రయ్య మాదిగ, గరిడేపల్లి నేరేడుచర్ల మండల అధ్యక్షులు ఎడవెల్లి అరుణ్ మాదిగ, హుజుర్నగర్ మండల అధ్యక్షులు మెరిగ మట్టపల్లి మాదిగ, ఎమ్మెస్పీ నేరేడుచర్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి హుజుర్నగర్ మండల అధ్యక్షులు గుండెపంగు బాబు మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు ఎడవల్లి బాటసారి, హుజుర్నగర్ , ప్రధాన కార్యదర్శి పోలే శ్యామ్, చిల్ల అశోక్, మండల అధికార ప్రతినిధి విజయ్ కుమార్,ఉపాధ్యక్షులు దూరే



వినోద్, ప్రచార కార్యదర్శి అలంపల్లి శేఖర్, ఎంజూ మండల ఉపాధ్యక్షులు కొత్తపల్లి పవన్, గ్రామ అధ్యక్షులు పిట్ట వెంకటేష్,జై భీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రవి, ప్రచార కార్యదర్శి మంద శేఖర్,పరెడ్డిగూడెం అధ్యక్షులు పిట్ట సత్యం, బచ్చలకూరి నాగార్జున,పిట్ట నాగరాజు, దేవరకొండ కరుణాకర్, పాల్వాయి మధు, ఆరే శ్రీకాంత్, నందిపాటి బోయజ్, వల్లపు దాసు సాయి శ్రీను, ఇంజమూరి పున్నయ్య, అమరారపు మహేష్, రవి, నకిరేకంటి సతీష్, ఒట్టేపు మధు,నందిపాటి కనకయ్య, సాయి మొదలైన వారు పాల్గొన్నారు.

## రణబోతు వెంకట్ రెడ్డి, మహా మనిషి సేవలు మరవలేనివి



**కోదాడ - సెప్టెంబర్1 (సత్యనిష్ట)** నియోజకవర్గం నడిగూడెం మండల పరిధి లోని కరవిరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు  రణబోతు వెంకటరెడ్డి మహా మనిషి మహోన్నత లక్ష్యం కలిగిన నేత సేవలు మరువలేనివని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్  వేపూరి తిరపతమ్మ సుధీర్ అన్నారు. మంగళవారం వెంకటరెడ్డి మొదటి వర్ధంతి కార్యక్రమం లో పాల్గొని, ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతం కోసం  నిబద్ధత కలిగిన కార్యకర్తగా నాయకుడిగా నిబద్ధత కలిగిన కాంగ్రెస్ సైనికుడిగా పార్టీ కోసం ఎనలేని సేవలు చేశారని ఆయన సేవలను కొనియాడారు. కార్యకర్తలే పార్టీకి వెన్నుముకని పార్టీ కోసం కష్టపడా కార్యకర్తను పార్టీ ఎప్పుడు గుర్తుంచు కుంటుందన్నారు. వారి వెంట కరివిరాల మాజీ సర్పంచ్ గుర్రం నీలిమాగాంధీ, వార్డ్ నెంబర్లు  దోసపాటి రమేష్, జానిమియా, మేకల విజయ్, గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి, పల్లపు గోపాల్, రామయ్య, నాణేషబ్, పాతకోట్ల మహేష్ తదితరులు నివాళి అర్పించారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కొనసాగింపుపై హైకోర్టు కీలక ఆదేశాలు...!

**సూర్యాపేట (సత్యనిష్ట స్టేట్ బ్యూరో గౌస్)**

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. ఈ రెండు పథకాలపై సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను సీజే ధర్మాసనం ఎత్తివేసింది. ఈ పథకాల అమలుపై హైకోర్టు సింగిల్ ధర్మాసనం విధించిన స్టేను సవాల్ చేస్తూ రాష్ట్ర సర్కార్ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేయగా విచారణ జరిగింది. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు. కాగా, ధర్మాసనం ఈ రోజు ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో అమలవుతున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలును నిలిపివేస్తూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన మధ్యంతర స్టే ఉత్తర్వుల ను ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని డివిజన్ బెంచ్ మంగళవారం రద్దు చేసింది. దీంతో ఈ పథకాల కొనసాగింపునకు మార్గం సుగమమైంది. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించి 2014 నుంచి








ప్రభుత్వం జారీ చేసిన ఎనిమిది జీవోలను సవాలు చేస్తూ విజయ్ గోపాల్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకపోవడంతో, విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి పథకాల అమలుపై మధ్యంతర స్టే విధించారు. సింగిల్ జడ్జి ఉత్తర్వులను సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ, ఈ పథకాలు 2014 నుంచి నిరంతరాయంగా అమలవుతున్నా యని, పిటిషనర్ లబ్ధిదారుడు కానందున ఆయనకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని కోర్టుకు తెలిపారు. ఇది ప్రజాప్రయోజన వ్యాజ్యం కాదని, ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలపై దాఖలైన ఇలాంటి వ్యాజ్యాలను డివిజన్ బెంచ్ మాత్రమే విచారించాలని వాదించారు. షాదీ ముబారక్ వంటి పథకాలకు సుప్రీంకోర్టు కూడా గతంలో అనుమతినిచ్చిందని వివరించారు. దీంతో, అడ్వకేట్ జనరల్ వాదనలతో ఏకీభవించిన డివిజన్ బెంచ్, సింగిల్ జడ్జి ఇచ్చిన స్టే ఉత్తర్వులను ఎత్తివేస్తూ తీర్పునిచ్చింది. హైకోర్టు తాజా నిర్ణయంతో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలు రాష్ట్రవ్యాప్తంగా యథావిధిగా కొనసాగించేందుకు మార్గం సుగమం అయింది.

# అక్రమ కట్టడాలు కడుతున్న గిరిజనేతరులపై నేరపూరిత మరియు బైండోవర్ కేసులు తక్షణమే నమోదు చేయండి

- **జిల్లా సంయుక్త కలెక్టర్‌కు ఆదివాసీ సంక్షేమ పరిషత్ వినతి**

**విఆర్ పురం-సత్య నిష్ఠ :** పోలవరం జిల్లా వ్యాప్తంగా ఉన్న 5వ షెడ్యూల్డ్ ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులు రాజ్యాంగ చట్టాలను, ఏజెన్సీ భూమి బదిలీ చట్టం నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ పెద్ద ఎత్తున అక్రమ కట్టడాలు, స్థిర నివాసాలు మరియు వ్యాపార సముదాయాలు నిర్మిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆదివాసీ సంక్షేమ పరిషత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. జిల్లా ప్రజల ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో భాగంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు జిల్లా సంయుక్త కలెక్టర్‌ను నేరుగా కలసి ఈ సమగ్ర వినతిపత్రాన్ని అందజేశారు. ఏజెన్సీ పరిధిలోని ప్రభుత్వ, గ్రామకంఠం భూములను గిరిజనేతరులు ఆక్రమించడం భూమి బదిలీ చట్టం మరియు అత్యున్నత న్యాయస్థానం సమతా తీర్పుకు పూర్తి విరుద్ధమని, అక్రమ నిర్మాణాలను అడ్డుకుంటున్న గిరిజనులపై దౌర్జన్యాలకు దిగుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న గిరిజనేతరులపై తక్షణమే నేరపూరిత మరియు బైండోవర్ కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్‌ను గట్టిగా కోరడం జరిగింది.



ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక అధికారుల ఆదేశాలను మరియు పనుల నిలిపివేత ఉత్తర్వులను సైతం ధిక్కరిస్తూ గిరిజనేతరులు యథేచ్ఛగా నిర్మాణాలు కొనసాగించడం తీవ్ర పరిణామాలకు దారితీస్తోందని నాయకులు హెచ్చరించారు. ఏజెన్సీ భూమి బదిలీ సవరణ చట్టంలోని సెక్షన్ 6ఎ ప్రకారం ఏజెన్సీ భూముల ఆక్రమణ శిక్షార్హమైన నేరమని, దీనిపై స్థానిక పోలీసు అధికారులు తక్షణమే మొదటి సమాచార నివేదికలు (ఎఫ్.ఐ.ఆర్) నమోదు చేసే అధికారం కలిగి ఉన్నారని స్పష్టం చేశారు. అలాగే అత్యున్నత న్యాయస్థానం సమతా తీర్పు, పంచాయతీల విస్తరణ చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తూ గ్రామసభల అనుమతి లేకుండా చేపడుతున్న అన్ని నిర్మాణాలను రెవెన్యూ మరియు పోలీస్ యంత్రాంగం భౌతికంగా నిలిపివేసి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.
ఆదివాసీలపై బెదిరింపులకు దిగుతున్న గిరిజనేతరులపై భారతీయ న్యాయ సంహిత సెక్షన్లతో పాటు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల (అట్యాచారాల నిరోధక) చట్టం మరియు భారతీయ నాగరిక్ సురక్ష సంహిత కింద బైండ్ ఓవర్ కేసులు నమోదు చేయాలన్నారు.
జిల్లా మొత్తం పూర్తిస్థాయి ఏజెన్సీ ప్రాంతమైనందున, అన్ని మండలాల్లో ఉన్న ప్రభుత్వ, గ్రామకంఠం భూముల వద్ద "ఇది ఏజెన్సీ భూమి బదిలీ చట్టం పరిధిలోని భూమి, గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలు చేపట్టడం శిక్షార్హమైన నేరం" అని తెలియజేస్తూ రెవెన్యూ శాఖ తరఫున అధికారిక హెచ్చరిక బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. రంపచోడవరం ప్రత్యేక ఉప కలెక్టర్ (ఎల్.టి.ఆర్) వద్ద పెండింగ్‌లో ఉన్న ఏజెన్సీ భూమి వివాద కేసుల విచారణను వేగవంతం చేసి గిరిజనులకు న్యాయం చేయాలని, లేని పక్షంలో ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో పాటు పోలవరం జిల్లా వ్యాప్తంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో బృహత్తర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, డివిజన్ సమన్వయకర్త పీత ప్రసాద్, ఏడుకొండల రావు దొర, కలుముల ప్రసాద్ దొర, కంగాల అబ్బాయి దొర, కారు అరుణ్ కుమారి తదితర పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి ఫుట్బాల్ సెలక్షన్స్

### జిల్లా ఫుట్బాల్ జట్టుకు స్పోర్ట్స్ కిట్ లను స్పాన్సర్ చేసిన భావన శ్రీనివాసరావు




**నల్గొండ - 01 సెప్టెంబర్ ( సత్య నిష్ఠ)**
ఈనెల 4వ తేదీ నుండి 7వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లాలో రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల ఫుట్బాల్ ఛాంపియన్షిప్ ఫోటోలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈరోజు నల్గొండ చర్లపల్లి విపస్య హైస్కూల్ నందు ఉమ్మడి జిల్లా స్థాయి సెలక్షన్స్ ను ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని అసోసియేషన్ అధ్యక్షులు బండారు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బాలికల ఫుట్బాల్ సెలక్షన్స్ కు మంచి స్పందన వచ్చిందని తెలియజేస్తూ, ఈ యొక్క సెలక్షన్ ట్రయల్స్‌లో దాదాపు 80 మంది క్రీడాకారిణిలు పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్ర ఛాంపియన్షిప్‌లో పాల్గొనే నల్గొండ జిల్లా ఫుట్బాల్ జట్టుకు స్పోర్ట్స్ కిట్ లను ప్రముఖ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ భావన శ్రీనివాసరావు స్పాన్సర్షిప్ ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు బండారు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు, పాముల అశోక్, గణేష్ కోచ్ లు కె.దాసు, మద్ది కరుణాకర్, ప్రశాంత్, భావన, సునీత, కవిత వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జనగణనలో బీసీలను లెక్కించకుండా మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్



నల్లగొండ /హైదరాబాద్- 1సెప్టెంబర్( సత్యనిష్ఠ ) బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వశీ యొక్క నిర్లక్ష వైఖరి సరికాదని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారశీలోకి రాగానే బీసీ కులగణన చేస్తామని హామీ ఇచ్చి తీరా కులగణన జరుగుతున్న ఈ సమయంలో అస్పష్టంగా అశాస్త్రీయంగా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి అందులో 40 ప్రశ్నలు పొందుపరిచిందని అందులో మీరు ఎస్సీ నా ఎస్టీ నా అని అడిగారు కానీ మీరు ఓబిసి కి చెందిన వార అని మాత్రం అడగలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక బీసీ ప్రధానిగా ఉన్న బీసీలకు న్యాయం జరగడం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వానికి బీసీలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా బీసీ జాబితా ప్రకటించి కులాలకు ఒక కోడ్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య రాంబాబు యాదవ్ బంటు సైదులు, తాడూరి సైదులు పాల్గొన్నారు.

# మహా ధర్నాకు మహా నగరానికి మన ఉపాధ్యాయులు

కోదాడ - సెప్టెంబర్ 1 (సత్యనిష్ఠ) తెలంగాణ రాష్ట్ర రాజధాని మహానగరం నడిబొడ్డున మహా ధర్నాకు మన ఉపాధ్యాయులు మంగళవారం పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. నడిగూడెం మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు కాసాని నాగేశ్వరరావు, బత్తిని గోపి నాయకత్వంలో పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర నాయకత్వంలో జరుగుతున్న మహాధర్నా కు ముఖ్య అతిథులుగా పిఆర్టియు టీఎస్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు పులగం దామోదర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్, అధ్యక్షతన జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 50 వేల మంది ఉపాధ్యాయులు పాల్గొంటారని, ఉపాధ్యా యుల న్యాయమైన డిమాం డ్స్ పిఆర్టియు పోరాటం ద్వారానే సాధ్యమని ఆ సంఘం నాయకులు తెలిపారు.



కాంగ్రెస్ నేతృత్వం లోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న ఉపాధ్యాయుల కనీస న్యాయ మైన డిమాండ్స్ ను కూడా నెరవేర్చక పోవడం విచారకరమన్నారు. పిఆర్సీ అమలు చేయాలని డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన 2004 సెప్టెంబర్ 1న తర్వాత విధుల్లో చేరిన ఉపాధ్యాయు లకు పాత పెన్షన్ విధానం, ఓపిఎస్ అమలు చేయాలని సిపిఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని, ప్రభుత్వా నికి ఉపాధ్యా యుల సమస్యలు విన్నవించారని, నేటికీ ప్రభుత్వం అమలు చేయక పోవడంతో పిఆర్టియు పక్షాన మహాధర్నా జరుగుతుందని కాసాని నాగేశ్వరరావు, బత్తిని గోపి నాయకత్వంలో భారీ సంఖ్యలో హైదరాబాదుకు తరలిన మన ఉపాధ్యాయులు.

# 1000 రోజుల కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై బీఆర్ఎస్ పోరుబాట

- కోదాడ ధర్నాకు బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి రావాలి
- మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి



కోదాడ - సెప్టెంబర్1 (సత్య నిష్ఠ): 2023 శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించి అధికారం లోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయ లేదని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు లో పూర్తిగా విఫల మైందని ఆరోపించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాను సారం నేటి నుంచి సెప్టెంబర్ 8 వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యం లో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 2న కోదాడ లో నిర్వహించే ధర్నాకు మండలం లోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయ వంతం చేయాలని పల్లా నర్సిరెడ్డి పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో మండల సమన్వయ సమితి సభ్యులు అనంతుల ఆంజ నేయులు గౌడ్, గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎస్కె జలీల్, బీఆర్ ఎస్ విద్యార్థి విభాగం నాయకుడు మేకల వీరబాబు, నాయకులు వల్లెపు శ్రీను, తిరుమలి తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, నల్ల బ్యాడ్జీలతో నిరసన



కోదాడ - సెప్టెంబరు1 (సత్యనిష్ఠ): పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ మంగళవారం నడిగూడెం కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు కర్నాటి శ్రీధర్, సిహెచ్ కృష్ణ, ఈశ్వర్, జి నాగరాజు, రజిత, మదారు, వీరన్న, కొల్లు శ్రీనివాసు, డి శ్రీనివాస్ రావు, వెంకటేశ్వర రావు, తేజశ్రీ, నాగరాజు, ఉపేందర్, రాములు, రవి వర్మ తదితరులు సంఘీభావం తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని అభివృద్ధి పథంలో తెలంగాణ

- నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్

తుంగతుర్తి --సెప్టెంబర్ 1( సత్య నిష్ఠ ): తెలంగాణ రాష్ట్రంలోని ప్రజాపాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 1000 రోజులు పూర్తి చేస్తుందని తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్ ఓ ప్రకటన ద్వారా మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వేముల గోపీనాథ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత బిఆర్ఎస్ చేయని అభివృద్ధి సంక్షేమాన్ని వెయ్యి రోజులుగా ప్రజలకు అందించిందన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే కొత్తగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్, రేషన్ కార్డులు, సన్న బియ్యం, విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీల పెంపు, ఉద్యోగ నియామకాలు, అనేక సంక్షేమ పథకాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తుందన్నారు. శాసనసభ ప్రతిపక్ష నేతగా కెసిఆర్ ప్రజల పక్షాన కనీసం ఏనాడు కూడా అసెంబ్లీకి వచ్చి మాట్లాడిన దాఖలాలు లేవన్నారు . ప్రధాన ప్రతిపక్ష



నేతగా కెసిఆర్ ప్రజల సమస్యలపై మాట్లాడేందుకు అసెంబ్లీకి రాకుండా ఫామ్ హౌస్ కు పరిమితమయ్యారని, ప్రతిపక్ష నాయకుడిగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కెసిఆర్ దళితుడిని సీఎం చేస్తానని దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని అనేక హామీలు ఇచ్చి విస్మరించారన్నారు. బిఆర్ఎస్ ప్రజలకు చేసింది ఏమీ లేదని తెలిపారు. ప్రజా పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను అందిస్తూ ముందుకు వెళ తుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలన్నారు.

# రూ.5 కోట్ల ఆరోపణలపై సమాధానం చెప్పాలి

- **కోదాడ మాజీ ఎమ్మెల్యేపై,**
- **కాంగ్రెస్ నేత, రావెళ్ల కృష్ణారావు ధ్వజం**

**కోదాడ-సెప్టెంబర్1 (సత్యనిష్ఠ)**

కాంగ్రెస్ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదనీ ముందు మీ చరిత్ర చూసుకోండి ఆ తర్వాత ఇతరులపై విమర్శలు చేయండి అని కాంగ్రెస్ నేత రావాలా కృష్ణారావు అన్నారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం పై కాంగ్రెస్ పార్టీ నాయకుడు రావెళ్ల కృష్ణారావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మావతి రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి పై ,మాజీ ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాజకీయ విమర్శల కు ఒక హద్దు ఉంటుందని, వ్యక్తి గత విమర్శలు, నిరాధార ఆరోపణల కు పాల్పడటం రాజకీయ సంస్కారం కాదని మండి పడ్డారు. ప్రజల్లో గౌరవం ఉన్న నాయకుల పై నోటి కొచ్చినట్లు మాట్లాడటం తగదని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ కోసం రూ.5 కోట్లు తీసుకున్నారనే ఆరోపణల కు ముందుగా సమాధానం చెప్పాలి. పార్టీని నమ్ము కున్న నాయకులు, కార్యకర్తల కు ఏం సమాధానం చెబుతారు, అని రావెళ్ల కృష్ణారావు ప్రశ్నించారు. భారీ మొత్తంలో డబ్బులు తీసుకుని, అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ను మోసం చేసి సెల్ఫోన్ స్విచ్ఛాఫ్ చేసు కుని అందుబాటు లో లేకుండా పోయారనే ఆరోపణలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి కాంగ్రెస్ నాయకత్వం పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ముందు గతాన్ని బయట పెట్టండి, తర్వాత విమర్శలు చేయండి

రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజమే నని, అయితే ఒక నాయకుడి వ్యక్తి త్వాన్ని కించ పరిచేలా వ్యాఖ్యలు చేయడం సరి కాదని కృష్ణారావు అన్నారు. ప్రజా జీవితం లో ఉన్న ప్రతి నాయకుడు తన గత రాజకీయ ప్రస్థానానికి జవాబు దారీగా ఉండాలని సూచించారు. తనపై వస్తున్న ఆరోపణల కు ప్రజల సమక్షంలో సమాధానం చెప్ప కుండా ఇతర నాయకుల పై విమర్శలు చేయడం సరి కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తున్న నాయకులు, కార్యకర్తల పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మని ఆయన తెలిపారు. పద్మావతి రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి పై వ్యక్తి గత ఆరోపణలు చేయడం వెనుక రాజకీయ దురుద్దేశం ఉందని విమర్శించారు. ప్రజా సమస్యల పై మాట్లాడాల్సిన నాయకులు వ్యక్తి గత విమర్శల కు దిగడం ప్రజాస్వామ్య విలువల కు విరుద్ధ మన్నారు. రూ.5 కోట్ల వ్యవహారం పై క్లారిటీ ఇవ్వాలి

రూ.5 కోట్లు తీసు కున్నారనే ఆరోపణలు నిజమా? కాదా? అన్న విషయాన్ని ప్రజలకు స్పష్టం చేయాలని రావెళ్ల కృష్ణారావు డిమాండ్ చేశారు. పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలు, నాయకుల విశ్వాసాన్ని దెబ్బ తీసే విధంగా వ్యవహరించారనే ఆరోపణల కు వివరణ ఇవ్వాల్సిన బాధ్యత మాజీ ఎమ్మెల్యే పై ఉందన్నారు. ఆరోపణల కు సమాధానం చెప్ప కుండా రాజకీయ ప్రత్యర్థుల పై ఆరోపణలు చేయడం ఎంత వరకు సమంజస మని ప్రశ్నించారు. పార్టీ మార్పులు, రాజకీయ సమీ కరణాలు ఎవరి వ్యక్తి గత నిర్ణయ మైనప్పటికీ, గతంలో తనతో ఉన్న నాయకులు, కార్యకర్తల కు ఇచ్చిన హామీలు, చేసిన వ్యవహారాల పై సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంటుందని



అన్నారు. రాజకీయాల్లో విశ్వస నీయతే అసలు పెట్టు బడి అని, ప్రజల నమ్మ కాన్ని కోల్పోయిన వారు ఇతరులకు నీతులు చెప్పడం హాస్యాస్పద మని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతలపై నోరు అదుపు లో పెట్టుకోవాలి, పద్మావతి రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే బొల్లం చేసిన వ్యాఖ్యల ను కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తున్నాయని కృష్ణారావు తెలిపారు. రాజకీయంగా విభేదాలు ఉంటే విధానాలపై విమర్శలు చేయాల ని, వ్యక్తి గత విమర్శలకు దిగడం మాను కోవాలని సూచించారు. కాంగ్రెస్ నాయకుల పై అను చిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ప్రజా జీవితం లో ఉన్న నాయకులు మాట తీరులో సంయమనం పాటించాలని, రాజకీయ విమర్శల ను ప్రజా సమస్యలకే పరిమితం చేయాలని కోరారు.

ప్రజల సమస్యలు, అభివృద్ధి, సంక్షేమం వంటి అంశాలపై చర్చించ కుండా వ్యక్తి గత దూషణలకు దిగడం ప్రజా స్వామ్యానికి మచ్చ తెస్తుందని అన్నారు. ఆరోపణ లకు జవాబు చెప్పే దమ్ముందా? "ఇతరుల పై ఆరోపణలు చేసే ముందు తనపై ఉన్న ఆరోపణ లకు సమాధానం చెప్పాలి. కాంగ్రెస్ నాయకులను విమర్శించే ముందు తన రాజకీయ గతాన్ని ప్రజల ముందు ఉంచాలి. రూ.5 కోట్ల వ్యవహారం పై పూర్తి వివరాల ను వెల్లడించాలి, అని రావెళ్ల కృష్ణా రావు సవాల్ విసిరారు. రాజకీయంగా విమర్శలు చేయడానికి ఎవరి కైనా హక్కు ఉందని, అయితే ఆ విమర్శలు వాస్తవాలు, ఆధారాల పై ఉండాలని అన్నారు. వ్యక్తి గత కక్షలు, రాజకీయ స్వార్థంతో నిరాధార ఆరోపణలు చేయడం తగదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ను కించ పరిచేలా మాట్లాడితే తగిన రీతిలో ప్రజా క్షేత్రంలోనే సమాధానం ఇస్తామని స్పష్టం చేశారు. ప్రజా క్షేత్రం లోనే తేల్చు కుందాం, రాజకీయ విమర్శల ను స్వాగతిస్తా మని, అయితే ఆరోపణలు చేస్తే వాటికి ఆధారాలు చూపాలని కృష్ణారావు అన్నారు. ప్రజల ను తప్పు దోవ పట్టించే ప్రకటనలు కాకుండా వాస్తవాల ను ప్రజల ముందుంచాలని సూచించారు. వ్యక్తి గత విమర్శలు, పరస్పర ఆరోపణల తో రాజకీయ వాతావరణాన్ని కలుషితం చేయ వద్దని హితవు పలికారు. మాజీ ఎమ్మెల్యే ముందుగా తనపై వస్తున్న ఆరోపణ లకు సమాధానం చెప్పి, అనంతరం కాంగ్రెస్ నాయకుల పై మాట్లాడాలని రావెళ్ల కృష్ణారావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం పై అనుచిత వ్యాఖ్యలను సహించేది లేదని, పార్టీ శ్రేణులు ఐక్యంగా ఎదుర్కొంటాయని ఆయన స్పష్టం చేశారు.

---

## అన్ని ఎఫ్ఐఆర్‌లూ కొట్టివేత

- **'పేపర్ లీక్'నిరసనలపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం**
- **ఆర్టికల్ 142 కింద లభించిన అధికారాలను ఉపయోగించుకున్న న్యాయస్థానం**
- **ఆత్మహత్య చేసుకున్నవిద్యార్థుల కుటుంబాలకు మూడు నెలల్లోగా పరిహారం**
- **కంద్రానికి జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం ఆదేశం**
- **ప్రజలపై దాడులు, ఆస్తుల విధ్వంసానికి పాల్పడిన వారిపై కొత్త ఎఫ్ఐఆర్‌లు**
- **ఈనెల 5న తలపెట్టిన నిరసన ర్యాలీని రద్దు చేసుకున్న సీజేపీ**

**న్యూఢిల్లీ 1సెప్టెంబర్( సత్యనిష్ట ):** పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) చేపట్టిన నిరసన సందర్భంగా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో విద్యార్థులపై పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల విషయంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని ఎఫ్ఐఆర్‌లను కొట్టివేస్తున్నట్లు మంగళవారం ప్రకటించింది. ఇందుకు రాజ్యాంగం ప్రకారం తమకు దక్కిన ప్రత్యేక అధికారాలను న్యాయస్థానం ఉపయోగించుకుంది. ఈ కేసులు విద్యార్థులపై భవిష్యత్తుపై ప్రభావం చూపకూడదని స్పష్టంచేసింది. నీట్ పేపర్ లీక్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు మూడు నెలల్లోగా పరిహారం అందజేయాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కేంద్రం అభ్యర్థన మేరకు నిరసనకా



రులపై క్రిమినల్ విచారణను ముగించింది. "యువ నిరసనకారుల భవిష్యత్ అవకాశాలను దృష్టిలో ఉంచుకొని, వారికి సంపూర్ణ న్యాయం చేయడానికి మేము రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద మాకు లభించిన అధికారాలను ఉపయోగిస్తున్నాం"అని స్పష్టంచేసింది. కక్షిదారులకు సంపూర్ణ న్యాయం చేకూర్చడానికి ఎలాంటి ఉత్తర్వులైనా జారీ చేసే అధికారాన్ని ఆరి?టకల్ 142 సర్వోన్నత న్యాయస్థానానికి కలి?పస్తుంది. తమ ముందు కుదిరిన అవగాహనకు ఇరుపక్షాలు కట్టుబడి ఉండాలని సూచించింది.

**2,873 మందిపై కొత్తగా ఎఫ్ఐఆర్‌లు**

నిరసనలకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వంతోపాటు మహారాష్ట్ర, అస్సాం, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు కోరినట్లు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం నిరసనకారులపై అన్ని ఎఫ్ఐఆర్‌లను కొట్టివేస్తూ ధర్మాసనం ఉత్తర్వు జారీచేసింది. ప్రభుత్వ అభ్యర్థనను మన్నిస్తూ, ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిరసనలో పాల్గొన్న తీవ్రమైన నేర చరిత్ర కలిగిన 2,873 మంది వ్యక్తులపై కొత్తగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసేందుకు ఢిల్లీ పోలీసులకు సుప్రీంకోర్టు అనుమతి ఇచి?చంది. ప్రజలపై దాడులు, ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తుల విధ్వంసానికి పాల్పడిన వారిపై కొత్త ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసేందుకు కూడా సమ్మతి తెలియజేసింది. ఈ ఎఫ్ఐఆర్‌ల పరిధి కేవలం ఆ రెండు రకాల నేరాలకు మాత్రమే పరిమితం కావాలని వెల్లడించింది.

**సీజేపీ నిరసన ర్యాలీ రద్దు**

ఢిల్లీలో సెపటటంబర్ 5న చేపట్టాల్సిన నిరసన ర్యాలీ రద్దు చేసున్నట్లు కాక్రోచ్ జనతా పార్టీ మంగళవారం ప్రకటించింది. విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను సుప్రీంకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. సీజేపీ కో--కన్వీనర్ సౌరవ్ దాస్ ఈ మేరకు కోర్టులో ఒక ప్రకటన చదివి వినిపించారు.

**ఉపసంహరించుకుంటాం: నడ్డా**

నిరసనకారులపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకుంటామని, వారిలో ఎవరిపైనా కఠిన చర్యలు తీసుకోబోమని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు. సెప్టెంబర్ 5న జరగాల్సిన నిరసన ర్యాలీని రద్దు చేయాలన్న సీజేపీ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించారు. నీట్ పేపర్ లీక్ అనంతరం ఆత్మహత్య చేసుకున్న వారి కుటుంబ సభ్యులకు 90 రోజు ల్లోగా తగిన పరిహారం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికార వర్గాలు తెలిపాయి.